దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 253 | సోమవారం 21. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయం: ఎంపీ రఘునందన్ రావు

**తొలి సమయం హైదరాబాద్**

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ నిజాం వారసుల్లాగే మాట్లాడుతున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్ మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు నాటకాలాడారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే ఒకే తాను ముక్కలని అన్నారు. ప్రజలను పీడించిన నిజాం తరహాలోనే కేసీఆర్ పాలన సాగిందని, రేవంత్ కూడా అలాగే పాలిస్తున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీలో నిజాంను పొగిడిన కేసీఆర్, రేవంత్ రెడ్డి వీడియోలు రఘునందన్ ప్రదర్శించారు. కేసీఆర్ లెక్కాపత్రం లేకుండా నిజాంను పొగిడారన్నారు. ఆదివాసీ బిడ్డలను వెయ్యి ఊడల మర్రి చెట్టుకు కట్టేసి ఉరితీసింది ఎవరు? అని ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్ మాటలకు తేడా లేదని, కుర్చీలలో కూర్చున్న వారు మారారు.. నిజాంను పొగడటం మాత్రం ఒకటేనని పేర్కొన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరు నయా నిజాంలు అని అన్నారు. రేవంత్, కేసీఆర్ ఇద్దరు ఎంఐఎం బానిసలుగానే మాట్లాడుతున్నారని విమర్శించారు. నిజాం సర్కార్ కొలువుల్లో 90 శాతం ముస్లింలే ఉండేవారని గుర్తు చేశారు.

# అమెరికా-ఇరాన్ యుద్ధం

## రూ.4 లక్షల కోట్లు దాటిన అమెరికా వ్యయం




**తొలి సమయం హైదరాబాద్**

అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేని పరిస్థితి. ఈ యుద్ధం అమెరికాకు ఆర్థిక భారంగా మిగిలింది. ఈ యుద్ధం కోసం ట్రంప్ ప్రభుత్వం చేసిన వ్యయం 45.1 బిలియన్ డాలర్లుగా తేలింది. అంటే మన కరెన్సీలో రూ.4.32 లక్షల కోట్లు అని ట్రంప్ ప్రభుత్వం యూఎస్ కాంగ్రెస్‌కు తెలిపింది. దాదాపు ఏడు నెలల నుంచి సాగుతున్న ఈ యుద్ధం కోసం అమెరికా చేసిన ఖర్చు మన దేశంలోని అనేక రాష్ట్రాల వార్షిక బడ్జెట్‌తో సమానం.ఇందులో 43.6 బిలియన్ డాలర్లు యుద్ధం కోసం ఖర్చుకాగా, 1.5 బిలియన్ డాలర్లు చమురు కోసం అయిన ఖర్చు. అయితే, ఇది అంచనా మాత్రమే. కచ్చితమైన, పూర్తిస్థాయి వివరాలు కాదు. గత ఫిబ్రవరి 28 నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ 2 వరకు జరిగిన ఖర్చు మాత్రమే. ఈ వ్యయంలో మిలిటరీ స్థావరాల ధ్వంసం, అనేక బిల్డింగులు ధ్వంసం కావడం, వాటి మరమ్మతులకు సంబంధించిన ఖర్చుల్ని చేర్చలేదు. పూర్తిస్థాయి వ్యయ వివరాల్ని కూడా ప్రభుత్వం వెల్లడించలేదు. ప్రస్తుతం అంచనా వేసిన ఖర్చు.. గతంలో అంచనాలకు మించింది.

మిగతా 2 లో

## ట్రాన్స్‌జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీజేపీ లకు చెరో 8 ఎంపీ స్థానాలు ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులపై దాడులు చేస్తున్నారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ హరీష్ రావు ప్రైవేటు ప్రాపర్టీపై దాడి చేయడానికి వెళ్లారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పి మరీ వెళ్తుంటే డీజీపీ ఏం చేస్తున్నారు. ఎంపీలు చేయాల్సిన పని ఇదేనా...? అని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.ప్రపంచ పటాలు పరిశీలించండ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీ అనే ఎమ్మెల్యే పోలీసుల సహాయంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని చంపడానికి వెళ్లారు. పోలీసు బందోబస్తుతో హరీశ్ రావు పొలాలకు కాంగ్రెస్ వాళ్లను పంపించారు. సీఎం ప్రైవేటు ఆస్తుల వద్దకు వెళ్తే ఊరుకుంటారా..? ప్రజలు మిమ్మల్ని అధికార పీఠం మీద కూర్చోబెట్టింది ఇందుకేనా..? తెలంగాణలో భూ దందా నడుస్తోంది . తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతున్నారన్నారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పార్లమెంట్ నియోజకవర్గం గద్వాలలో కులాంతర వివాహం చేసుకున్నందుకు దళిత కుటుంబంపై దాడి జరిగింది.

మిగతా 2 లో

## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు కవిత

- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన
- అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవిత:




తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని.

మిగతా 2 లో

## ఇప్పుడు మరో చక్కటి నగరాన్ని నిర్మించే అవకాశం దేవుడు నాకు ఇచ్చాడు

# బెంగళూరులో చంద్రబాబు

- బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభోత్సవం
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు
- గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు వెళ్లాలని పిలుపు
- అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ ముఖ్యమేనన్న సీఎం
- పర్యావరణ హిత నగరంగా అమరావతి నిర్మాణం చేపడతామని వెల్లడి




**తొలి సమయం హైదరాబాద్**

బెంగళూరులోని వైట్ ఫీల్డ్ లో ఆదివారం జరిగిన 'ది ఎర్త్ సెంటర్ - విష్టా స్పేసెస్' ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మిగతా 2 లో

## దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం.. ఆయన మాటలు నమ్మొద్దు మంత్రి పొంగులేటి

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు
- దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా
- భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ
- కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ




రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు.

## ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి

# ముహూర్తం ఖరారు

- ఈ ఏడాది 12 రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- సెప్టెంబర్ 25న హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం
- శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిగా దర్శనమిస్తున్న వినాయకుడు
- అనంత చతుర్దశి రోజున నిమజ్జన కార్యక్రమం:




హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం తేదీ ఖరారైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 25న, శుక్రవారం రోజున గణనాథుడిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. అనంత చతుర్దశి పర్వదినం సెప్టెంబర్ 25న రావడంతో, అదే రోజు నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ వినాయకుడు "శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతి"గా భక్తులకు దర్శనమిస్తుండడం తెలిసిందే. ప్రతి ఏటా 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు, ఈసారి ఒక రోజు అదనంగా 12 రోజుల పాటు కొనసాగనుండటం విశేషం. దీంతో భక్తులకు స్వామి వారిని దర్శించుకునేందుకు అదనపు సమయం లభించనుంది.ప్రతి సంవత్సరం మాదిరిగానే, ఈసారి కూడా భారీ ఏర్పాట్ల మధ్య

# ఎల్ నినో కంటే

## రేవంత్ రెడ్డే ప్రమాదకరం

### హరీశ్ రావు



- అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్
- 24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు
- మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ
- పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరిక

**తొలి సమయం హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు.

మిగతా 2 లో

## ఎవరికులం ఏంతోవారికీ అంత వాటా బహిరంగ (పంచాయతీ) (సభ) విజయవంతం చేయండి

### ముంజాల రాజేందర్ గౌడ్



**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 20**

బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆదేశానుసారం ఖానాపూర్ మండల కేంద్రం లో ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ ఆధ్వర్యంలో 27.09.2026 ఆదివారం మధ్యాహ్నం 12.గం.లకు ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో హంటర్ రోడ్ డి కన్వీన్షన్ హన్మకొండలో ఎవరి కులం ఎంతో వారికంత వాటా బహిరంగ పంచాయతీ (సభ) కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఖానాపూర్ మండల ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ మండల కన్వీనర్ బాధారపు శ్రీనివాస్. మండల్ ఇంచార్జ్ రాజా రామ్ వేణు గౌడ్ ఆధ్వర్యంలో.... ముఖ్య అతిధులుగా రాష్ట్ర నాయకులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ముంజాల రాజేందర్ గౌడ్, రాష్ట్ర కో అడీ నేటర్ రామగిరి యాదగిరి స్వామి, జిల్లా కో అడీనేటర్ కట్కూరి సునీల్. జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సురేష్ గౌడ్ జిల్లా సలహా దారులు గుంపుల మల్లయ్య పాల్గొన్నారు.

రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలో ఉన్న అన్ని కులాలు వారి జనాభా థామాషా ప్రకారం వారికంత వాటా రావాలని అన్ని కులాల నుండి స్వచ్ఛందశీగా సొంత వాహనాలు ఏర్పాటు చేసుకొని వచ్చి ఈ బహిరంగ పంచాయతీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రా సాధన కోసం అన్ని కులాలు ఏ విధంగానైతే పాల్గొన్నారో ఇప్పుడు మన హక్కుల రాజకీయా వాటా కోసం ఆ విధంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సాధించుకున్న తెలంగాణలో సబ్బండ కులాల వాటా కోసం పోరాడాల్సిన సమయం వచ్చింది కావున అన్ని కులాల ప్రతినిధులు మరియు నాయకులు అందరు పాల్గొనాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల్ కో ఆడి నేటర్ సంఘాల శివ మహారాజ్,మండల్ బీసీ సంఘం అధ్యక్షులు బుస అశోక్ యాదవ్,జాటోత్ సదర్ లాల్ నాయక్,పిండి కుమార్ యాదవ్,పెరుమాండ్ల కార్తీక్ గౌడ్, ఏం డి పాషా. గుళ్ళపల్లి సాధనందం గౌడ్, దేవుల పల్లి నర్సింరావు పద్మశాలి, పర్శి సతీష్,గడ్డం అశోక్ మహారాజ్ ఇమ్మడి పవన్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం .. మంటల్లో వోల్వో కారు దగ్ధం

### డివైడర్‌ను ఢీకొని మంటలు.. కారులో వ్యక్తి సజీవ దహనం





**తొలి సమయం సూర్యాపేట జిల్లా/ సూర్యాపేట రూరల్‌సెప్టెంబర్-20:**

సూర్యాపేట మండలం పిల్లలమర్రి ఫ్లైఓవర్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం--హైదరాబాద్ 365బీ జాతీయ రహదారిపై వెళు న్న వోల్వో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారు పూర్తిగా దగ్ధమైంది. ఆదివారం ఉదయం సుమారు 7.15 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కారులో ఉన్న వ్యక్తి మంటల్లో చిక్కుకుని సజీవ దహనమైనట్లు పోలీసులు గుర్తించారు. ఘటన స్థలంలో మృతదేహానికి సంబంధించిన ఆనవాళ్లు లభించినట్లు సమాచారం.ప్రమాదంలో కారు నంబర్ ప్లేట్ కూడా పూర్తిగా కాలిపోవడంతో వాహనం, మృతుడి వివరాలను గుర్తించడం పోలీసులకు కష్టంగా మారింది. ప్రమాదం లో మృతి చెందిన ఖమ్మం మమత హాస్పిటల్ కు చెందిన న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గా ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది..సజీవ 5దహన అయి ఉండవచ్చును అనే దిశలో దర్యాప్తు జరుగుతోంది సూర్యాపేట రూరల్ ఎస్ఐ ఎం. అనిల్ కుమార్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. వాహనం ఏ ప్రాంతం నుంచి వచ్చిందనే విషయాన్ని గుర్తించేందుకు సమీపంలోని టోల్ ప్లాజాల వద్ద ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రభాకర్.

**తొలి సమయం, పాల్వంచ;సెప్టెంబర్, 20:**



పాల్వంచ: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండల స్థాయిలో నిర్వ హించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో జెడ్పీ హెచ్ఎస్ యానంబైలు సీఆర్‌పీ శెట్టిపల్లి ప్రభాకర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందు కున్నారు. మండల ఎంఈఓ అవార్డును ప్రదానం చేసి ప్రభాకర్‌ను సత్కరించారు .విద్యార్థులు, పాఠశాలలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు అందించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ప్రకాశరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.

## గణనాథుని సన్నిధిలో మహా అన్నప్రసాదం

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 20:**

ఇల్లందు: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. 18వ వార్డు కళాసి బస్తి సమీపంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి సుమారు 2,000 మంది భక్తులు హాజరై అన్నప్రసాదం స్వీకరించి గణనాథుని దర్శించుకున్నారు.



మహాసభ మండల అధ్యక్షుడు పాబోలు మణికిరణ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ఆర్యవైశ్యులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నరేంద్రుల అను బాబు, యెలుగూరి నగేష్ కుమార్, తాటిపల్లి సుబ్బారావు, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 20:**

ఇల్లందు పట్టణంలోని పాత బస్టాండ్ లేబర్ అడ్డ, బస్టాండ్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలూరి రాము జానపద కళాబృందం ఆటపాటల ద్వారా హెచ్ఐవీ సంక్రమణ, నివారణ చర్యలు, లైంగిక వ్యాధుల లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించింది.అనుమానం ఉన్న వారు సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు



చేయించుకోవాలని సూచించారు. 1097 టోల్‌ఫ్రీ నంబర్, క్యూఆర్ స్కానర్, సెల్ఫ్ రిస్క్ అసెస్మెంట్ సేవలను వివరించారు. కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్



డాక్టర్ ప్రసాద్ పర్యవేక్షించగా, వెంకటేశ్వర్లు, రాణి, పద్మ, రహమత్, భవాని, సరిత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో హరిప్రియ నాయక్ పూజలు

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 20:**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 13, 14, 18, 21 వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆదివారం దర్శించుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్‌తో కలిసి ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ



సభ్యులను అభినందించారు. నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసు



కోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆకా ఒక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అప్పమ్మ దశదిన కర్మకు హాజరైన మల్లిబాబు యాదవ్, హనుమంతరావు

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 20:**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కానుగుల అప్పమ్మ దశదిన కర్మ ఆదివారం నిర్వహించారు. కార్య క్రమానికి డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పీఏసీఎస్ అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు హాజరై అప్పమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని



ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. కుమారుడు కానుగుల రాధాకృష్ణను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు, శీలం పుల్లయ్య, బొడ్డు లక్ష్మీనారాయణ, ఉప్పుగండ్ల వీరభద్రరావు, అయితనబోయిన విఠల్‌రావు, సత్యం, పోతనబోయిన వెంకటేశ్వర్లు, దూగుంట్ల వీరన్న, కానుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో దండు సారయ్య సేవలు

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 20:**

ఇల్లందు: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇల్లందు పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన వేడుకలు, అన్నదాన కార్యక్రమాల్లో 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య పాల్గొన్నారు. 16వ వార్డులో భద్రాద్రి 24 క్రాఫ్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమానికి



స్పాన్సర్‌గా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదం అందించారు.అదేవిధంగా 5, 12, 13, 15, 16, 18, 21, 22వ వార్డుల్లో జరిగిన నవరాత్రి ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దండు సారయ్య సేవలను పలువురు అభినందించారు. కార్యక్రమాల్లో డాన్స్ మాస్టర్స్ అండ్ డాన్సర్స్ కదారి వెంకటేష్, శ్రీకాంత్, శేఖర్, సాయి, కళ్యాణ్, కార్తీక్, దీపక్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ .జి .టి . ఎ.జిల్లా కమిటీ ఏర్పాటు

**తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం; సెప్టెంబర్, 20:**

భద్రాద్రి కొత్తగూడెం, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పి. ఆర్. జి .టి ఏ) ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయులతో జిల్లా కమిటీ నిర్మాణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 24 మంది సభ్యులతో జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా కొప్పుల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నల్లమల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఎం. శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా దాసరి సరిత, గౌరవ అధ్యక్షుడిగా గంగావతి వెంకటేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా కె. మేరీ ఎన్నికయ్యారు.గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. పి .ఆర్ జి .టి .ఏరాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్‌రెడ్డి మాటా డుతూ కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు, 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు, హెల్త్ కార్డులు, కేర్‌టేకర్ల నియామకం తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలి



పారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డును కూడా వద్దల్లేదు...

### రంగాపురం గ్రామంలో వినాయకుడి లడ్డు దొంగతనం...

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 20**



పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో వాల్మీకి విగ్రహం దగ్గర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకుడి లడ్డు చోరీ ఘటన కలకలం సృష్టించింది.పక్కా ప్రణాళిక ప్రకారమే దుండగులు ఈ చోరీకి పాల్పడ్డాడని వినాయక మండప నిర్వాహకులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వినాయకుడి వద్ద ఉంచిన లడ్డూను ఎత్తుకెళ్లిన విచిత్ర ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.గతంలో కూడ యాదవ కాలనీలోని బొగ్గు గేరిలో ఇలాంటి దొంగతనం జరగ్గా కొన్ని వాట్సప్ గ్రూపులో హాల్ చల్ చేయగా మరుసటి రోజు ఉదయం వినాయకుడి లడ్డు అక్కడే పెట్టిపోయిన ఘటన చోటు చేసుకుంది. ఏది ఏమైనా సరే వినాయకుడి లడ్డు దొంగతనం చేయడం అనేది సరైన పద్ధతి కాదు అని గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు.

## వడ్డె రమేష్ చొక్కాపెÕ KTR ఆటోగ్రాఫ్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో వడ్డె రమేష్‌కు ప్రత్యేక ఆత్మీయ కలయిక



**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 20**

నిన్న పెబ్బేరుకు విచ్చేసిన కేటీఆర్ ను వడ్డె రమేష్ ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో సరదాగా మాట్లాడిన అనంతరం, వడ్డె రమేష్ ధరించిన తెల్ల చొక్కాపై కేటీఆర్ స్వయంగా ఆటోగ్రాఫ్ చేయడం ప్రత్యేకంగా నిలిచింది.ఈ సందర్భంగా వడ్డె రమేష్ మాట్లాడుతూ, కేటీఆర్‌తో జరిగిన ఈ ఆత్మీయ కలయిక, ఆయన చేతుల మీదుగా పొందిన ఆటోగ్రాఫ్ తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకమనిలి తెలిపారు. కేటీఆర్ చూపించిన ఆప్యాయత, అభిమానంతో ఈ క్షణం తనకు ఎంతో ప్రత్యేకంగా నిలిచిందన్నారు.కేటీఆర్ గారి చేతితో నా చొక్కాపై పొందిన ఈ ఆటోగ్రాఫ్ నాకు ఒక జ్ఞాపకం మాత్రమే కాదు.. బీఆర్ఎస్ కోసం మరింతఉత్సాహంతో పనిచేయాలనే స్ఫూర్తి.” అని వడ్డె రమేష్‌పేర్కొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో డీజేలపై పూర్తి నిషేధం

### ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ నరసింహ

**తొలి సమయం సూర్యాపేట సెప్టెంబర్,20:**




జిల్లా వ్యాప్తంగా డీజే సౌండ్ సిస్టంల వినియోగంపై పూర్తిగా నిషేధం విధించినట్లు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పండగైనా, ఉత్సవమైనా, పెళ్లయినా, పుట్టినరోజైనా డీజే శబ్దాలు లేకపోతే హుషారు లేదనే భావన పెరుగుతోందని, అయితే ఆనందం పేరుతో అధిక శబ్దాలు చేయడం వల్ల ఇతరుల ప్రశాంతతకు, ఆరోగ్యానికి తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు.

పరిమితికి మించిన డెసిబెల్ శబ్దాలకు ఎక్కువసేపు గురికావడం వల్ల వినికిడి లోపం, తలనొప్పి, నిద్రలేమి, ఒత్తిడి, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు అధిక శబ్దాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అధిక శబ్దాలపై నిషేధిత నిబంధనలు అమల్లో ఉన్నాయని, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డీజే సౌండ్ సిస్టంలను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు.

“మన వేడుక.. మనకే కాదు, చుట్టుపక్కల వారికి కూడా ప్రశాంతంగా ఉండాలి. మన ఆనందం మరొకరి అనారోగ్యానికి, ఇబ్బందికి కారణం కాకూడదు” అని ఎస్పీ ప్రజలకు సూచించారు.

ప్రత్యేకంగా యువతకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ.. ఉత్సాహం పేరుతో అధిక శబ్దాలు, రోడ్లపై హంగామా, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు నిర్వహించడం సంతోషానికి సూచిక కాదని అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ పండుగలు, వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

ప్రజల భద్రత, ఆరోగ్యం, ప్రశాంతతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, డీజే నిషేధ నిబంధనలను అమలు చేయడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ నరసింహ విజ్ఞప్తి చేశారు.

“సంతోషాన్ని పంచుకోవడం తప్పు కాదు.. కానీ మన సంతోషం మరొకరికి బాధ కలిగించకూడదు. పరిమిత శబ్దంతో ఉత్సవాలను నిర్వహిద్దాం.. శబ్ద కాలుష్యాన్ని అరికట్టి ప్రశాంతమైన సూర్యాపేటను నిర్మిద్దాం” అని ఎస్పీ పిలుపునిచ్చారు.

## పాలమూరుపై కేటీఆర్‌కు ఎక్కడ లేని ప్రేమ...

- శవ రాజకీయాలు చేస్తున్న కేటీఆర్...
- ‘కేటీఆర్’ అనే పేరు కంటే ‘డ్రామారావు’ అనే పేరు సరిపోతుంది...
- తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 20**

పాలమూరు పర్యటనలో కేటీఆర్ శవ రాజకీయాలు చేస్తున్నారని, ఆయనకు ‘డ్రామారావు’ పేరు సరిగ్గా సరిపోతుందని పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.పాలమూరు ప్రాంతంపై కేటీఆర్‌కు ఇప్పుడు ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొచ్చిందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కొల్లాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి మృతదేహాన్ని పరామర్శించేందుకు వచ్చిన కేటీఆర్ అక్కడ కూడా రాజకీయ వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. మృతుల విషయంలో కూడా రాజకీయాలు చేయడం తగదని, కేటీఆర్ శవ రాజకీయాలు చేస్తున్నారని వారు ఆరోపించారు.కేటీఆర్‌కు ‘కేటీఆర్’ అనే పేరు కంటే ‘డ్రామారావు’ అనే పేరు సరిపోతుందని కాంగ్రెస్ నాయకులు ఘాటు వ్యాఖ్యలు చేశారు.మహనీయుడైన ఎన్టీఆర్ పేరులోని ‘రామారావు’ పేరును పెట్టుకుని ఆయనకు చెడ్డపేరు తీసుకురావద్దని అన్నారు. ‘రామారావు కాదు.. డ్రామారావు’ అనే పేరు



కేటీఆర్‌కు సరిపోతుందని విమర్శించారు. ఫామ్‌హౌస్ చుట్టూ వేల ఎకరాల భూములకు సంబంధించిన వ్యవహారాలపై కూడా కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు.సామాన్య ప్రజలకు సంబంధించిన భూముల విషయంలో అక్రమాలు జరిగితే ఊరుకునేది లేదని, త్వరలోనే వాటికి సంబంధించిన లెక్కలు తేలుతాయని హెచ్చరించారు.గుమ్మడం ప్రాంతంలో విద్యుత్ సరఫరాపై కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. అక్కడ విద్యుత్ సరఫరా విషయంలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతుల పేరుతో ధర్నా నిర్వహిస్తామని చెప్పి, తగిన సంఖ్యలో రైతులు రాకపోవడంతో ఇతరులను తీసుకొచ్చి విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించి తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. పెబ్బేరులో కేటీఆర్ అడుగుపెట్టిన సమయంలో వర్షం కురవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు కేటీఆర్ వచ్చినందుకే వర్షం వచ్చిందని ప్రచారం చేస్తున్నారని.. వర్షాలు పడని ప్రాంతాల్లో కూడా కేటీఆర్ పర్యటిస్తే అక్కడ కూడా వర్షాలు పడతాయేమో చూడాలని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై కేటీఆర్ తప్పుడు లెక్కలు చెబుతూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. జూరాల ప్రాజెక్టు నీటి సామర్థ్యంపై కూడా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వారు తప్పుబట్టారు. రైతుల పట్ల నిజమైన శ్రద్ధ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నవారు అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై గళమెత్తాలని, సభకు హాజరుకాకుండా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,పార్టీ మండల అధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,మాలపల్లె సర్పంచ్ అశోక్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,నాయకులు రంజిత్ కుమార్,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్,యుగంధర్ రెడ్డి,నరేందర్,శ్రీహరి,విష్ణు,రాములు,రాజు,ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల చేతుల్లో నైపుణ్యం.. స్వయం ఉపాధికి బాట

- ఏఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతకు వినూత్న అడుగు
- 150 మందికి బ్యూటీషియన్ కోర్సు సర్టిఫికెట్లు.. 200 మందికి కుట్టు మిషన్లు
- ఫౌండర్ ఆదిల్ సేవలకు అతిథుల అభినందనలు

**తొలిసమయం, కొత్తగూడెం, సెప్టెంబర్ 20**

: మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ఏఎండిఆర్ ఫౌండేషన్ ఫర్ సోషల్ చేంజ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పేర్కొన్నారు. మహిళా సాధికారత, స్కిల్ డెవలప్‌మెంట్, స్వయం ఉపాధిని ప్రోత్సహించే దిశగా ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. కొత్తగూడెం క్లబ్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో మూడు నెలల ఉచిత బ్యూటీషియన్ కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన 150 మంది శిక్షణార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా టైలరింగ్‌లో శిక్షణ పొందిన 200 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. శిక్షణతో పాటు ఉపాధి సాధనకు అవసరమైన పరికరాలను అందించడం ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఫౌండేషన్ చేయూతనందించడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది.

### శిక్షణతో పాటు ఉపాధికి చేయూత

కేవలం శిక్షణ ఇచ్చి వదిలేయకుండా, నైపుణ్యాన్ని ఆదాయ మార్గంగా మార్చుకునేందుకు అవసరమైన సహకారం అందించడం ద్వారా ఏఎండిఆర్ ఫౌండేషన్ సామాజిక బాధ్యతను చాటుకుంటోందని అతిథులు పేర్కొన్నారు. బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసిన



మహిళలు ఇంటి వద్దే సేవలు అందించడంతో పాటు బ్యూటీ పార్లర్లలో ఉపాధి పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందించడం వల్ల స్వయం ఉపాధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.

### ఆదిల్‌పై ప్రశంసల వర్షం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు ఏఎండిఆర్ ఫౌండేషన్ ఫౌండర్ ఆదిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. మహిళలకు ఉచితంగా శిక్షణ అందించడంతో పాటు వారికి స్వయం ఉపాధి సాధనాలను అందించడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. మహిళలకు నైపుణ్యం అందించడం అంటే ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, సమాజంలో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడమని వారు పేర్కొన్నారు. ఏఎండిఆర్ ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్ చౌహాన్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, కార్పొరేటర్లు సుగుణ, భవిత, డాక్టర్ స్వప్న, డాక్టర్ బిఎస్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్ నాయక్,





టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాగ సీతారాములు, టీపీసీసీ సభ్యులు జెబి శౌరి,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), ఖమ్మం కాంగ్రెస్ యువ నాయకురాలు షహెల జావిద్, సర్పంచ్ అజ్మీరా లైలా, కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ కోనేరు పూర్ణచందర్ రావు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్ మొయినుద్దీన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ అల్లాడి నర్సింహారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, శిక్షణార్థులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్‌టీయూ--టీఎస్ తల్లాడ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఉంగరాల వెంకటేశ్వర్లు, అద్దంకి గోపాలకృష్ణ ఏకగ్రీవం

**తొలిసమయం, తల్లాడ, సెప్టెంబర్ 20 :**

పీఆర్‌టీయూ --టీఎస్ తల్లాడ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీఆర్‌టీయూ--టీఎస్ తల్లాడ మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా ఉంగరాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కార్యవర్గ సభ్యులుగా గుజ్జు సరోజిని, కాటూరి భాస్కర్, కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పడాల సైదులు, కంభంపాటి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తల్లాడ మండల విద్యాధికారి నెమ్మకంటి దామోదర ప్రసాద్, పీఆర్‌టీయూ--టీఎస్ ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయ్ అమృత్ కుమార్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఉపాధ్యాయులు అభినందించారు.

## 21న ( నేడే)ప్రభుత్వం--జేఏసీ చర్చలు

### సామాన్య ఉద్యోగి ఆశలన్నీ ప్రధానంగా పీఆర్సీ--డీఏలపైనే.....

**తొలి సమయం కరీంనగర్, సెప్టెంబర్ 20**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కీలక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం--ఉద్యోగ సంఘాల జేఏసీ మధ్య నేడు( సెప్టెంబర్ 21 న )జరగనున్న చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ముఖ్యంగా పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదల విషయంలో ఈ సమావేశం నుంచి స్పష్టమైన ముందడుగు ఉంటుందనే ఆశతో సామాన్య ఉద్యోగి ఎదురుచూస్తున్నాడు.

పీఆర్సీ అనేది ఉద్యోగికి కేవలం వేతన పెంపుదల అంశం మాత్రమే కాదు. పెరిగిన జీవన వ్యయం, కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, వైద్య ఖర్చులు, గృహ వ్యయాలు వంటి అనేక అంశాలతో ముడిపడి ఉన్న ఆర్థిక భరోసా. అందువల్ల పీఆర్సీపై స్పష్టమైన నిర్ణయం ఎప్పుడు వస్తుందన్నది ఉద్యోగుల్లో ప్రధాన చర్చగా మారింది.

మరోవైపు పెండింగ్ డీఏలు ఉద్యోగులను మరింతగా ఎదురుచూసేలా చేస్తున్నాయి. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఉద్యోగి కొనుగోలు శక్తిని కొంతవరకు కాపాడేందుకు ఇచ్చే డీఏ సకాలంలో అందాలని ఉద్యోగులు సహజంగానే ఆశిస్తారు. ప్రస్తుతం ఉద్యోగ సంఘాలు పెండింగ్‌లో ఉన్న డీఏల్లో కనీసం మూడు విడతలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతాయా


ప్రభుత్వం ఇప్పటికే పీఆర్సీ నివేదికను త్వరితగతిన అందించాలని సంబంధిత కమిషన్‌ను కోరే దిశగా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. కానీ ఇప్పటివరకు ౹ా=జ నివేదిక అందినట్లు ఎటువంటి వార్త లేదు. ప్రభుత్వానికిగతంలో ముఖ్యమంత్రి కూడా పీఆర్సీ నివేదిక అందిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రేపటి చర్చల్లో పీఆర్సీకి ఒక నిర్దిష్ట కాలపరిమితి, డీఏల విడుదలకు స్పష్టమైన కార్యాచరణ వెల్లడవుతుందా అన్నదే ఉద్యోగుల్లో ప్రధాన ఆసక్తిగా ఉంది.

ఉద్యోగుల దృష్టిలో ప్రభుత్వం--జేఏసీ చర్చలు కేవలం సమావేశంగా ముగియకుండా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాల పరిష్కారానికి ఒక స్పష్టమైన మార్గాన్ని చూపాలన్న ఆకాంక్ష కనిపిస్తోంది. అదే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ ప్రాధాన్యతలు వంటి అంశాలు కూడా నిర్ణయాలపై ప్రభావం చూపుతాయి. అందువల్ల చర్చల ద్వారా ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం రావడం ఎంతో అవసరం.

“పీఆర్సీ ఎప్పుడు? పెండింగ్ డీఏలు ఎప్పుడు?” --- ప్రస్తుతం సామాన్య ఉద్యోగి మనసులో ఉన్న ప్రధాన ప్రశ్నలు ఇవే. హామీలకు కొనసాగింపుగా అమలుకు సంబంధించిన స్పష్టత లభిస్తే ఉద్యోగుల్లో విశ్వాసం పెరుగుతుంది. ప్రభుత్వ చర్యలు ఎలా ఉంటాయో. చూడాలి: పెన్షనర్ల నాయకులు ఉస్మాన్ పాషా.

సెప్టెంబర్ 21 న జరుగు సమావేశము ఆ దిశగా ఒక సానుకూల ముందడుగుగా మారాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆశగా ఎదురుచూస్తున్నారు. చర్చల ఫలితం ఏమిటన్నదానికంటే, సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కాలపరిమితితో కూడిన కార్యాచరణ వస్తుందా అన్నదే ఇప్పుడు అత్యంత కీలకం.


మహమ్మద్ ఉస్మాన్ పాషా పెన్షనర్ల నాయకులు



## నాని 'ది ప్యారడైజ్' సినిమాలో 'పొడుస్తున్న పొద్దుమీద'?

నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మాస్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్'. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేయగా, తాజాగా మ్యూజికల్ ఫీస్ట్‌కు సంబంధించిన ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతంలో రాబోతున్న పాటల జాబితా నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ఉద్యమ గీతంగా కోట్లాది మంది ప్రజల హృదయాలను హత్తుకున్న ప్రసిద్ధ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అమూల్యమైన గీతం 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా...' పాటను ఈ సినిమాలో ఉపయోగిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే 'ఆయా షేర్', 'ఏష నాగుల' పాటలతో పాటు ఈ ఐకానిక్ ఫోక్ సాంగ్ కూడా సినిమాలో చోటు చేసుకుంటే, థియేటర్లలో ప్రేక్షకుల ఊపు చూసి థియేటర్లు ఊగిపోవడం ఖాయమని సినీ వర్గాలు అంటున్నాయి. అనిరుధ్ మ్యూజిక్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్, నాని మాస్ పెర్ఫార్మెన్స్‌కు తోడు ఈ ఫోక్ సాంగ్ తాలూక వైబ్స్ తోడైతే సిల్వర్ స్క్రీన్ మీద రికార్డులు తిరగరాయడం పక్కా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై చిత్రయూనిట్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇవి కేవలం రుమర్స్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## రా అండ్ రస్టిక్‌గా ఆశిష్ గాంధీ 'డానీ'.. అంచనాలు పెంచుతున్న ఫస్ట్ స్ట్రైక్ గ్లింప్స్!




టాలీవుడ్ ప్రేక్షకులను ఎంతగానో అలరించేందుకు మరో రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సిద్ధమవుతోంది. ఆశిష్ గాంధీ హీరోగా, కళ్యాణ్‌జీ గోగణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'డానీ'. రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్లపై రిజ్వాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన 'ఫస్ట్ స్ట్రైక్' టీజర్ తాజాగా విడుదల కాగా, సినిమాపై అంచనాలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరాయి. టీజర్ ఆరంభంలోనే "నువ్వు బీచ్‌కి ఎప్పుడూ ఒంటరిగా వస్తావా?" అని హీరోయిన్ అడిగే ప్రశ్నకు, హీరో చెప్పే బోల్డ్ ఆన్సర్ యూత్ ఆడియెన్స్‌ను ఇన్‌స్టంట్‌గా కనెక్ట్ చేసేలా ఉంది. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో కేవలం రొమాన్స్ మాత్రమే కాకుండా, థ్రిల్ గొలిపే యాక్షన్ సన్నివేశాలకు కూడా పెద్ద పీఠ వేసినట్లు స్పష్టమవుతోంది. బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే విజువల్స్, నటీనటుల గ్లామర్ అప్పీల్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఇప్పటికే దర్శకుడు కళ్యాణ్‌జీ గోగణ, హీరో ఆశిష్ గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన 'నాటకం', 'కళింగ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించాయి. ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ హ్యాట్రిక్ కొట్టడానికి 'డానీ'తో వస్తుండటంతో సినీ వర్గాల్లోనూ మంచి బజ్ ఏర్పడింది. ఈ చిత్రంలో సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ పరంగా కూడా 'డానీ' ఫస్ట్ స్ట్రైక్ అత్యున్నత ప్రమాణాలతో నిలిచింది. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ చాలా రిచ్‌గా, కలర్ ఫుల్‌గా ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విజువల్స్‌ను మరింత ఎలివేట్ చేసేలా బీజీఎం అదరగొట్టింది. ఖుషి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి మణికాంత్ ఎడిటర్‌గా, రామ్ సుంకర, కళ్యాణ్‌జీ గోగణ యాక్షన్ కొరియోగ్రాఫర్లుగా వర్క్ చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను మేకర్స్ విడుదల చేయనున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి అక్టోబర్ నెలలో ఈ సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. రా అండ్ రస్టిక్ ఎలిమెంట్స్‌తో రాబోతున్న ఈ 'డానీ' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!




## విజయ్ వారసుడి అరంగేట్రం.. 'సిగ్మా' ట్రైలర్‌తో అదరగొట్టిన జేసన్ సంజయ్, సందీప్ కిషన్!

తమిళనాడు సీఎం స్టార్ హీరో దళపతి విజయ్ వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్న జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ట్రైలర్ చూస్తే.. ఇది పూర్తిగా గ్యాంబ్లింగ్, డ్రగ్స్ మరియు ఒక మనీ హైస్ట్ నేపథ్యంలో సాగే రంగుల ప్రపంచం చుట్టూ తిరిగే పర్ఫెక్ట్ యాక్షన్ డ్రామాగా రూపొందినట్లు స్పష్టమవుతోంది. ఇందులో సందీప్ కిషన్ ఒక వైవిధ్యమైన రేడియో జాకీ పాత్రలో కనిపిస్తూనే, మరోవైపు అండర్ వరల్డ్ డాన్‌గా చెలరేగుతున్న సంపత్ రాజ్ సామ్రాజ్యాన్ని దెబ్బకొట్టే సాహసోపేతమైన మిషన్‌లో కనిపించడం విశేషం. ట్రైలర్ అంతటా కనిపిస్తున్న విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, సంపత్ రాజ్, శివ్ పండిట్, ప్రముఖ కొరియోగ్రాఫర్-నటుడు రాజు సుందరం తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో మెప్పించనున్నారు. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ 'లైకా ప్రొడక్షన్స్' పతాకంపై సుభాస్కరన్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందిస్తున్న బాణీలు, నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి, అన్ని హంగులను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మహాత్మా గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2, 2026 న తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూట్యూబ్ తో పాటు అన్ని సోషల్ మీడియా వేదికలపై టాప్ ట్రెండింగ్‌లో దూసుకుపోతూ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## హాలీవుడ్‌లో నటించాలని ఉంది.. ఆ సినిమాలో నాకు ఛాన్స్ ఇవ్వండి: విజయ్ సేతుపతి

టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా తన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తన కెరీర్ మరియు రాబోయే ప్రాజెక్ట్‌ల గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఇటీవల నిథిలన్ స్వామినాథన్ తనకు 'మహారాజా 2' కథను వినిపించారని, ఆ కథ వినగానే తనకు ఎంతగానో నచ్చిందని ఆయన వెల్లడించారు. నిథిలన్ ఒక అద్భుతమైన దర్శకుడని ప్రశంసించిన విజయ్ సేతుపతి, మొదటి భాగం 'మహారాజా' విడుదల కాకముందు కొందరు ఈ సినిమాపై నమ్మకం ఉంచలేదని, కానీ తాను మాత్రం సినిమా విజయం సాధిస్తుందని గట్టిగా నమ్మానని గుర్తుచేసుకున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా హాలీవుడ్ నుంచి ఓ భారీ ఆఫర్ రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల నిర్మాత తనకు ఫోన్ చేసి 'మహారాజా' సినిమాను హాలీవుడ్‌కు అమ్మేశామని చెప్పారని, ఆ చిత్రంలో హాలీవుడ్ స్టార్ నటుడు మాథ్యూ మెక్‌కానగీ నటించబోతున్నారని తెలిపారన్నారు. ఈ విషయం విన్న వెంటనే తాను ఎంతో థ్రిల్ అయ్యానని, నిర్మాతతో మాట్లాడుతూ 'ఒక సినిమాలో నేను ఉచితంగా నటిస్తాను.. కానీ ఆ హాలీవుడ్ రీమేక్‌లో నాకు కూడా ఒక చిన్న పాత్ర ఇప్పించండి.. నేను అక్కడికి వెళ్లి నటిస్తాను' అని సరదాగా అన్నట్లు విజయ్ సేతుపతి తెలిపారు. తనకు మొదటి నుంచీ హాలీవుడ్‌లో నటించాలనే బలమైన కోరిక ఉందని, తన సినిమా అక్కడకు చేరుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందని ఆయన మనసులోని మాటలను బయటపెట్టారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

